ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 202
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 17 జనవరి 2025 | పేజీలు 5




సీనియర్ జర్నలిస్ట్, రచయిత, కవి డాక్టర్ పొన్నం రవిచంద్ర తాను రాసిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్‌కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి గోపాల్, వెంకటరమణ పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 2 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- తొమ్మిది రోజులపాటు ? కార్యక్రమాలు
- అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కార్యక్రమాలు

5



## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కౌశిక్ రెడ్డి

- కేసులన్నీ బీఆర్ఎస్ హయాంలోనివే..
- దాడికి పాల్పడటం వల్లే కేసు
- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం

4



## కేసులకు భయపడేదే లేదు..

- సీఎంపైనే పీడీ యాక్ట్ పెట్టాలి?
- రేవంత్ రెడ్డిపై చీటింగ్, ల్యాండ్ కబ్జాలు సహా 82 కేసులున్నాయని
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

4

# కల నెరవేరేనా?

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జాప్యం
- ఆశలపల్లకిలో దరఖాస్తుదారులు
- 82 శాతం పూర్తయిందని ప్రకటన

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే జిల్లాలో నత్తనడకన సాగుతున్నది. సొంతింటి కల నెరవేరేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు దరఖాస్తుదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్? ప్రభుత్వం తమకు కోరిక నెరవేరుస్తున్నదని అతృతతో ఉన్నా... ఇండ్ల సర్వే ఎప్పుడు పూర్తవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ నెలాఖరుకే పూర్తి కావల్సిన సర్వే జాప్యం జరగడంతో సంక్రాంతి పండగ తర్వాత జరగాల్సిన గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత జాప్యం జరగవచ్చని తెలుస్తోంది. అధికారుల పర్యవేక్షణ లోపం.. కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం .. సరైన సమాచారం లేని కారణంగా దరఖాస్తుదారుల సర్వే నత్తనడకన సాగుతోంది.

బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం పథకం ప్రకటించినా ఆచరణలోకి వచ్చేసరికి చతికిలపడింది. స్థలాలకు కొరత.. భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో గత సర్కారు దాని స్థానంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి కూడా పూనుకున్నది. అయితే లబ్దిదారుల సంఖ్య స్వల్పంగా ఉండటం.. ఆశించే వారి సంఖ్య అడ్డగోలుగా ఉండటం బీఆర్ఎస్ పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి గతంలో ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఇళ్ళను అందజేస్తామని ప్రకటించింది. తొలుత స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టడానికి సాయం చేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 31లోగా సర్వే చేసి నివేదిక సమర్పించాల్సి ఉండగా.. సంక్రాంతి పండగ వరకు కూడా పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 82 శాతం సర్వే పూర్తయిందని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా ,ఇప్పటి వరకు గ్రామాల్లో 88 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 56 శాతం సర్వే పూర్తయింది.

2






# కల నెరవేరేనా..?

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జాప్యం
- ఆశలపల్లకిలో దరఖాస్తుదారులు
- 82 శాతం పూర్తయిందని ప్రకటన

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే జిల్లాలో నత్తనడకన సాగుతున్నది. సొంతింటి కల నెరవేరేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు దరఖాస్తుదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్? ప్రభుత్వం తమకు కోరిక నెరవేరుస్తున్నదని అత్రుతతో ఉన్నా... ఇండ్ల సర్వే ఎప్పడు పూర్తవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ నెలాఖరుకే పూర్తి కావల్సిన సర్వే జాప్యం జరగడంతో సంక్రాంతి పండగ తర్వాత జరగాల్సిన గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత జాప్యం జరగవచ్చని తెలుస్తోంది. అధికారుల పర్యవేక్షణ లోపం.. కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం .. సరైన సమాచారం లేని కారణంగా దరఖాస్తుదారుల సర్వే నత్తనడకన సాగుతోంది.**

బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం పథకం ప్రకటించినా ఆచరణలోకి వచ్చేసరికి చతికిలపడింది. స్థలాలకు కొరత.. భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో గత సర్కారు దాని స్థానంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి కూడా పూనుకున్నది. అయితే లబ్దిదారుల సంఖ్య స్వల్పంగా ఉండటం.. ఆశించే వారి సంఖ్య అడ్డగోలుగా ఉండటం బీఆర్ఎస్ పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి గతంలో ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఇళ్ళను అందజేస్తామని ప్రకటించింది. తొలుత స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టడానికి సాయం చేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 31లోగా సర్వే చేసి నివేదిక సమర్పించాల్సి ఉండగా.. సంక్రాంతి పండగ వరకు కూడా పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 82 శాతం సర్వే పూర్తయిందని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా ,ఇప్పటి వరకు గ్రామాల్లో 88 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 56 శాతం సర్వే పూర్తయింది.

## దరఖాస్తు లేకున్నా సర్వే...

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకున్నా, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఇంటి యాజమానుల వివరాలను సైతం సర్వే యాప్ లో పొందుపరిచేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే... అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్‌లో సిబ్బంది పొందుపరుస్తున్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నది. దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా సిబ్బంది జాగ్రత్తలు పాటిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 74 శాతం సర్వే పూర్తయిందని గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. అయితే లబ్దిదారుల ప్రకటన సంక్రాంతి తర్వాత ఉంటుందని పేర్కొన్నారు.

## సంక్రాంతి తర్వాత గ్రామసభలు..

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తయ్యాక సంక్రాంతి తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారులు జాబితా తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. అనంతరం గ్రామాల వారీగా లబ్దిదారుల ఎంపిక జాబితాలను జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు. కలెక్టర్లు పరిశీలించాక ఇన్చార్జి మంత్రులకు పంపిస్తారు. ఇన్చార్జి మంత్రి ఆమోదం తెలిపితే లబ్దిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే ఇచ్చే రూ.5 లక్షలు... దశల వారీగా జమవుతాయి. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మరోవైపు తొలి విడత లో సొంత స్థలం ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత దశలో స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం తరపున సాయం అందించనున్నది. ఈ విడతలో ఖాళీ స్థలం ఉన్న వారికే అత్యధికంగా అర్హత సాధించే అవకాశం ఉంది. మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో వివరాలు నమోదు చేసి సర్వే పూర్తి చేయిస్తున్నారు.



## ఉచితంగా ఇసుక..

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త సంవత్సర కానుక అందించనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు పొందిన లబ్దిదారులకు సిమెంటు, ఇనుమును సంబంధిత కంపెనీలతో మాట్లాడి, తక్కువ ధరకే అందించాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం.. తాజాగా ఇసుకను ఉచితంగా అందించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినప్పుడు కేవలం సొంత స్థలం ఉన్నవారు ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు, స్థలం లేని వారికి స్థలమిచ్చి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించింది. కానీ, ప్రస్తుత పరిస్థితులు, ఇంటి నిర్మాణంలో కీలకమైన ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు మార్కెట్‌లో చుక్కలనంటుతున్న నేపథ్యంలో సిమెంటు, ఇనుమును తక్కువ ధరకు అందించాలనే యోచనకు వచ్చింది. ఇసుకను మాత్రం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించిందని తెలుస్తోంది. ఒక్కో ఇంటికి ఎంత మేర ఇసుక అవసరమనే అంశాన్ని చెబుతూ గృహ నిర్మాణ సంస్థ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం అంచనాలు వేస్తున్నది.

### ఒక్కో ఇంటికి 25 క్యూబిక్ మీటర్లు అవసరం..

ఈ మేరకు ఒక్కో ఇంటికి 25 క్యూబిక్ మీటర్ల ఇసుక (దాదాపు 37-40 టన్నులు) అవసరం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసే మొత్తం 4.50 లక్షల ఇళ్లకు 112 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారని తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమయ్యే ఇసుకను ఉచితంగా అందించే అంశంపై ప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థతో చర్చిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఇసుక లభ్యమవుతోంది? ఎంత ధర ఉంది? అనే వివరాలను సేకరిస్తున్నారు. కాగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టన్ను ఇసుక ధర రూ.1400-1500 వరకు పలుకుతున్నది. ఇందులోనూ వివిధ రకాలున్నాయి. ఈ ధరలు ప్రాంతాలు, డిమాండ్‌ను బట్టి మారుతున్నాయి. ఉదాహరణకు కరీంనగర్? లో టన్ను ఇసుక ధర రూ.1300 పలికితే.. అదే హైదరాబాద్‌లో రూ.1600-1700 వరకు పలుకుతున్నది. ఒక్కో ఇంటికి దాదాపు 37-40 టన్నుల ఇసుక అవసరమవుతుంది. దీని ప్రకారం టన్ను ధర సగటున రూ.1500 అనుకుంటే.. ఒక్కో ఇంటికి ప్రభుత్వం అదనంగా రూ.60 వేల వరకు వెచ్చించాల్సి ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. వీటిన్నంటికి కంటే ముందుకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి కావాల్సి ఉంది. జిల్లాలో మరి అధికారులు ఈ లక్ష్యాన్ని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో చూడాలి. సర్వే పూర్తయితేనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. సర్వే జాప్యం జరిగితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# అర్హుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు. రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని ఏఈఓను, కొత్త రేషన్ కార్డు సర్వే గురించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలు అడిగారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఎంపికైన అర్హుల జాబితాను గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగుకు యోగ్యం లేని భూములను, వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వెన్షన్ చేసిన భూములు, లేఅవుట్ ఉన్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూములు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు వంటివి రైతు భరోసా నుండి తొలగించాలని స్పష్టం చేశారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన ప్రాజెక్టు పనులన్నిటీని మార్చి లోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు నగరంలోని 13 వ డివిజన్ లో పర్యటించారు. వెంకటేశ్వర కాలనీ రోడ్డు నెంబర్ 21 లో స్థానిక కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ వేణు తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 35.75 లక్షలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. అనంతరం డివిజన్ లోని శ్రీరామ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో పాదయాత్ర చేసి... స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలను తనిఖీ చేసి పరిశీలించారు. మహిళలను సమస్యలను అడిగి తెలుసుకొని.... వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంట్రాక్టు ర్ ఇంజనీరింగ్ అధికారులకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ..... కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో చేపట్టిన కీలకమైన అభివృద్ధి పనులన్ని పూర్తి చేశామన్నారు. మిగితా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల పనులు కూడ చివరి దశకు చేరాయని... వాటిని మార్చిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో దాదాపు 1000 కోట్ల స్మార్ట్ సిటీ కి కేచాయించగా ఇందులో ఇప్పటి వరకు 930 కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులను పూర్తి చేసి బిల్లులు చెల్లింపులు చేశామని తెలిపారు. మిగితా 70 కోట్ల రూపాయలు ( ఏ ఎన్ ఎం) అడ్మినిస్ట్రేషన్ మేయింటనెన్స్ కోసం కేటాయించినట్లు తెలిపారు.

# ఈనెలాఖరులోగా నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మరో నాలుగు కొత్త పథకాలను ఈనెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు పూనుకున్నదని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్విని యోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందన్నారు. ఈసారి అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించడం జరుగుతుందని, రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్

## “ఆరోగ్య మహిళ” క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సదాశివ పల్లి కూడలిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. క్యాంపునకు హాజరైన మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

## మరోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సత్యంప్రసన్న రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్న రెడ్డికే మరోసారి అధిష్టానం ఛాన్స్ ఇచ్చింది. హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు రెండవ సారి కర్ర సత్యప్రసన్న రెడ్డిని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించారు. ఈ మేరకు ఆమెకు నియామకపత్రాన్ని అందించారు.

## పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃరాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీ కోరారు. గురువారం హైదరాబాద్ లో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణ రావునీ టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ తోపాటు కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు శ్దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర టీఎన్జీవోల సంఘం సహా అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, కరీంనగర్ జిల్లా నాయకులు మన్వీత్ సింగ్ మహేశ్ కలిశారు.

## లంక రవీందర్ మృతిపట్ల వినోద్ తీవ్ర దిగ్భ్రాంతి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లోని వావిలాలపల్లిలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ లంక రవీంధర్ మృతిపట్ల కరీంనగర్ మాజీ ఎంపీ, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం రోజు లంక రవీంధర్ నివాసంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు కార్పొరేటర్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి... సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి... పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లంక రవీంధర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మత్తుపదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో గురువారం వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎడ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతామని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడగొండ నర్సింగ్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య హెచ్చరించారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సొంత అభివృద్ధి కే ప్రాధాన్యత ఇచ్చాడని, బూరుగుపల్లి గ్రామంలో ప్యాలెస్ లాంటి ఇంటిని నిర్మించుకున్నాడని, అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, నియోజకవర్గం అభివృద్ధి అన్న సంగతి ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడానికి లక్షలాది రూపాయలు లంచం తీసుకున్న చరిత్ర రవిశంకర్ సొంతమన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వకేసులకు భయపడేదే లేదు...



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కాంగ్రెస్ ప్రభుత్వం తనను బెదిరించేందుకు పెడుతున్న కేసులకు భయపడేది లేదని... ప్రశ్నిస్తూ ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకోసం తాను పోరాడితే 28 కేసులు పెట్టారని వాపోయారు. పైగా తనపై పీడీ యాక్ట్ అమలు చేస్తారని కూడా ప్రచారం చేస్తున్నారని..పీడీ యాక్ట్ అమలు చేయాలంటే ముందుగా సీఎం రేవంత్ రెడ్డి పైనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై చీటింగ్, ల్యాండ్ కబ్జాలు సహా 82 కేసులున్నాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తుగ్లక్ పాలనతో బిఆర్ఎస్ నేతలను, 60 లక్షల మంది కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమైనాయని అడిగితే కేసులు పెడుతున్నారని అన్నారు. కేసిఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధు, కెసిఆర్ కిట్ ఏమైందని అడిగితే కేసులు పెడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ .రేస్ ఫార్ములా లొట్టఫీస్ కేసు పెట్టి కేటీఆర్ ను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్ రేస్ తో 700 కోట్ల లాభం తెలంగాణ కు వచ్చిందని నెల్సన్ సర్వే తేల్చిందన్నారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో చిప్పకూడు తిన్నాడు...మిగతా వారికి తినిపించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాడన్నారు. ఈ ఫార్ములా చెల్లింపులు అక్రమం అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే ఎందుకు బయటపెట్టలేదన్నారు. పిచ్చి ఆలోచనలతో పాగల్ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. ముందే గ్రహించి కేసిఆర్ 60 లక్షల మంది సైన్యాన్ని తయారు చేశారని అన్నారు. బిఆర్ఎస్ బట్టలు విప్పుతా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెచ్చగొట్టడంతో నీది ఏ పార్టీ అని అడిగానని అన్నారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళితే నిలదీయండి రాళ్ళతో కొట్టండని రేవంత్ రెడ్డే నేర్పించారని, ఆయన చెప్పినట్లు రాళ్ళతో కొట్టకుండా ప్రశ్నిస్తే..ఎమ్మెల్యే లు సంజయ్ తో పాటు కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్ ఠాకూర్ దాడి చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బెదిరించారన్నారు. వాళ్లపై ఫిర్యాదు చేస్తే తన పిర్యాదు ను పట్టించుకోవడం లేదన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కౌశిక్ రెడ్డి...



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు లేదంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు నమోదు అయ్యాయంటూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాలను ఆయన తిప్పికొట్టారు.

గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు కేటీ రామారావు కౌశిక్ రెడ్డి మీడియాలో తప్పు దోవ పట్టిస్తున్న అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2013 నుంచి కౌశిక్ రెడ్డి మీద కేసుల పరంపర కొనసాగుతున్నదని గుర్తు చేశారు. 2013లో చంపుతానని బెదిరించిన ఘటనలో ఐపిసి506 కేసు, 2017లో ఐపిసి 507 కేసు, 506, 507, 447, వరంగల్ సుబేధారిలో లో 447, 427, వీనవంకలో ఐపిసి 504, 188, 174, ప్రభుత్వ ఉద్యోగి విధులను ఆటంకపరచడం చంపుతానే బెదిరించడం ఐపిసి351, 223, ఇలా17 కేసులు కేసీఆర్ ప్రభుత్వంలోనే నమోదు అయ్యాయని విమర్శించారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పత్రికా విలేఖరుల సమావేశంలో సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.గడిచిన ఏడాది కాలంలోనే చొప్పదండి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం ను చూసి ఊర్వలేక సుంకర రవిశంకర్ ఆరోపణలు చేస్తున్నాడు... గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లకి వైస్ చైర్మన్ లకి ఎంపీటీసీ జడ్పిటిసి టికెట్ లకి డబ్బులు వసూలు చేసిన సుంకే రవిశంకర్ తనకు తాను పతివ్రత లాగా మాట్లాడుతున్నాడు..




ప్రతి పనికి కమిషన్ వసూలు చేయడం కోసం సొంత ఇంట్లోనే పై మకాం పెట్టిన మాట నిజం కాదా...ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపుగా 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా కొత్తపెల్లి నుండి గంగాధర వారకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 36 కోట్లు, ఆర్నకొండ నుండి గోపాలరావుపేట మీదుగా మల్యాల వరకు డబ్బులు రోడ్డు నిర్మాణానికి, గతంలో రవిశంకర్ వదిలేసిన రామడుగు బ్రిడ్జి రాత్రికి రాత్రి రైతులతో మాట్లాడి భూ పరిహారం ఇప్పించి 46 గ్రామాలకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి పునాదులు వేసింది మేడిపల్లి సత్యం కాగా, అదేవిధంగా కొండగట్టులో 100 గదుల ధర్మ సత్రం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి కొండగట్టు అభివృద్ధి చేస్తా ఉంటే రవిశంకర్ కళ్ళు మూసుకుపోయాయని ప్రశ్నించారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫాంలు అమ్ముకోవడం కోసం మాత్రమే రవిశంకర్ తెర మీదికి రావడం జరిగింది.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ పేలుతున్నారు.

# ఫిబ్రవరి 2 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నగరంలోని ప్రధాన మార్కెట్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 2 నుంచి 10వ తేదీ వరకు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. ఆరుసార్లు స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించగా.. గత ఏడాది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి నిర్వహణ కమిటీచే ఉత్సవాలకు ఏ ఆటంకం లేకుండా నిర్వహించేలా చూశారు. ఈసారి జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు జారీ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. షామియానాలు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులకు బాధ్యతను అప్పగించారు. ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను దారి మళ్లించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని తీసుకోవాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై చాహాత్ బాజ్‌పాయ్ ఆరా




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నగర వ్యాప్తంగా రేషన్ కార్డుల సర్వేను రేపటి లోగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం రోజు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు సర్వేల పై సలహాలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం రేషన్ కార్డుల ఎంక్వైరీ ని రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 3840 కొత్త రేషన్ కార్డుల జాబితాలో 2140 లబ్ధిదారుల ఫీల్డ్ లెవల్ ఎంక్వైరీ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగితా 1700 లబ్ధిదారుల జాబితా లిస్టును రేపు పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పెండింగ్ లేకుండ శనివారం వరకు పూర్తి చేసేలా చర్యలు తీస్కోలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉన్న వాటి గల కారణాల వివరాలను పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. మరో వైపు డివిజన్ లలో వార్డు ఆఫీసర్ల కోసం వార్డు ఆఫీసులు ఏర్పాటు చేసేలా డివిజన్ వారిగా డీఈలు చర్యలు తీస్కోని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, డీఈ ఓం ప్రకాష్, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తా



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.గురువారం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ హైస్కూల్ లో మాజీ ఎంపీటీసీ బొంగోని తిరుపతి గౌడ్ తండ్రి స్మారకార్థం నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ఫైనల్ మ్యాచ్ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని టాస్ వేశారు. అనంతరం బ్యాటింగ్ చేస్తూ బౌలర్ వేసిన బంతిని బౌండరీ దాటించి ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే విద్యార్థులే కాకుండా యువతీయువకులు తమకు ఆసక్తిగల క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. మట్టిలో మాణిక్యాల్లా మన గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారన్నారు. క్రీడల్లో గెలుపుఓటమిలు సర్వ సాధారణమని, ప్రతి క్రీడాకారునిలో ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటే సత్తా చాటడం సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు బొంగోని తిరుపతిగౌడ్, శ్రావణ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మచ్చ గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు బొజ్జ చంద్రమౌళి, ఎండి షారుక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లిలో పలు అభివృద్ధి పనుల తనిఖీ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు ఉదయం 20 వ డివిజన్ లో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పర్యటించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కార్పోరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి ఆరెపల్లిలో కాలనీలలో పాదయాత్ర చేశారు. స్థానికంగా కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం డివిజన్ లోని పారిశుధ్యం పనులను కూడ తనిఖీ చేసి పరిశీలించారు. అభివృద్ధి పనుల వేగవంతం, డివిజన్ పరిశుభ్రత పై అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... 20 వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రపోజల్ ఉన్న వాటికి ఎస్టిమేట్ చేసి... సమర్పించాలన్నారు. మరో వైపు ఆరెపల్లిలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా ఎస్సైలు, జవానులు చర్యలు తీస్కోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డివిజన్ లలోని ఓపెన్ డ్రైనేజీల్లో సిల్టును తొలగించాలన్నారు. డ్రైనేజీల వెంబటి ఉన్న కలుపు మొక్కలు, చెత్త చెదారం లేకుండ శుభ్రం చేయాలని కోరారు. డివిజన్ లో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయడంతో పాటు తడి పొడి చెత్త సెగ్రిగేషన్ తప్పకుండ చేసేలా అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. డివిజన్ రోడ్లను ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మీకులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, ఎస్సైలు జవానులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంగళవారం కోర్టు మంజూరు చేసిన బెయిల్ల కు సంబంధించి గురువారం కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా 2వ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పూచికత్తులను సమర్పించారు. కరీంనగర్ కలెక్టరేట్ లో ఈనెల 12న నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ ల మధ్య గొడవకు సంబంధించి కౌశిక్ రెడ్డి పై కరీంనగర్ వన్ టౌన్ పిఎస్ లో రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులలో అతన్ని సోమవారం రాత్రి అరెస్టు చూపిన పోలీసులు మంగళవారం ఉదయం మేజిస్ట్రేట్ హేమలత ముందు హాజరుపరచగా అతనికి షరతులతో కూడిన బెయిలు మంజూరు అయింది. కోర్టు ఆదేశాల ప్రకారం కౌశిక్ రెడ్డి నలుగురు వ్యక్తులను జమానతులుగా కోర్టుకు సమర్పించగా కోర్టు స్వీకరించింది.